GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం11-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ముందస్తు ప్రణాళికతో కార్యాచరణ సిద్ధం

- ధాన్యం రవాణా, దిగుమతిలో లేబర్ కొరత రాకుండా పటిష్టమైన చర్యలు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రాష్ట్రంలో 6838 కొనుగోలు కేంద్రాలు పూర్తి, త్వరలో 1614 కేంద్రాలు
- 8 లక్షల 54 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రంగం సిద్ధం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మొంథా తుఫాను బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- చెల్లింపులు త్వరగా జరగడానికి వీలుగా ట్యాబ్ ఎంట్రీలు : సీఎస్ రామ కృష్ణారావు




4లో




# కాటేదాన్ చౌరస్తాలో సీఐటీయూ నాల్గొవ మహాసభలు ప్రారంభం

**గండిపేట(క్రైం మిర్రర్):** సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాల్గొవ మహాసభల మొదటి రోజు ప్రారంభ, బహిరంగ సభను సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు అధ్యక్షతన కాటేదాన్ చౌరస్తాలో గుంటి యాదయ్య ఎల్ఎల్బీ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, భూపాల్, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గుంటి యాదయ్య అడ్వకేట్ వృత్తిలో ఉండి గగన్పహాడ్ పారిశ్రామిక ప్రాంతంలో కార్మికుల అండగా ఉంటూ కార్మికుల హక్కుల వివరాలు తెలుపుతూ పోరాటాలకు మద్దతు ఇచ్చారన్నారు. ఆయన చివరి వరకు కార్మికుల పక్షపాతిగా ఉండి ఈ మధ్యకాలంలోనే అమరులయ్యారన్నారు. రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా పారిశ్రామిక క్లస్టర్ ఉన్నాయన్నారు. అందులో పని చేస్తున్నటువంటి కార్మిక వర్గాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మికులతో శ్రమదోపిడి చేసుకుంటూ కార్మిక హక్కులను అమలు చేయట్లేదు అన్నారు.

# ఉస్మానియా ఆసుపత్రిలో బినామీ డ్యూటీలు...!?




- ఒకరికి బదులు మరొక్కరు విధుల నిర్వహణ..!
- హావ్వా రిజిస్టర్ లో ఒకరి పేరు.. ఉద్యోగంలో మరొక్కరా..!!
- వార్డు భాయ్ తారుమారు తతంగంపై సర్వత్రా విమర్శలు..!?
- పోస్టింగ్ కావాలన్నా.. హాజరు పడాలన్నా దేని లెక్కదానిదే.!?
- విద్యార్హత లేని వారు హెల్త్ ఇన్స్పెక్టర్ గా చలామణి..!?
- ఆర్ఎంఓ, సూపరింటెండెంట్ లపై గుర్రుమంటున్న ప్రజలు.!!
- నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్..



## లోక్ అదాలత్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి: సీఐ శశిధర్ రెడ్డి

మందమర్రి టౌన్ నవంబర్ 10 క్రైమ్ మిర్రర్: కాలాన్ని,ధనాన్ని వృథా చేసుకోవడం కంటే, సామరస్యం నిండిన రాజీ మార్గమే అత్యుత్తమ రాజీ మార్గమే రాజమార్గం అని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి సోమవారం ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్15వ తేదీన తలపెట్టిన ప్రత్యేక లోక్ అదాలత్ను మందమర్రి సర్కిల్ పరిధిలోని పౌరులందరూ తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రత్యేకంగా కోరారు.లోక్ అదాలత్ అనేది కేసుల పరిష్కారానికి ఒక అద్భుతమైన వేదిక. క్షణికావేశంలో నమోదు చేసుకున్న చిన్న చిన్న కేసులు, అలాగే కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు, చెక్ బౌన్స్, చిన్నపాటి సివిల్ తగాదాలు వంటి రాజీ పడుటకు అవకాశం ఉన్న కేసులను న్యాయస్థానం పరిధిలో స్వచ్ఛందంగా రాజీ కుదుర్చుకోవడం ద్వారా త్వరితగతిన పరిష్కరించుకోవచ్చు అని అన్నారు.ఈ ప్రక్రియ ద్వారా న్యాయం తక్కువ సమయంలో లభించడమే కాకుండా, ఇరు పక్షాల మధ్య సయోధ్య కుదిరి సంబంధాలు శాశ్వతంగా మెరుగుపడతాయని తెలిపారు.న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ, ఖర్చు పూర్తిగా ఆదా అవుతుందనీ. ఈ మహత్తర అవకాశాన్ని మందమర్రి సర్కిల్ పరిధిలోగల మందమర్రి, రామకృష్ణాపూర్, కాశీపేట, దేవపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని సీఐ కోరారు. ప్రజలు ఈ లోక్ అదాలత్లో పాల్గొని, తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకొని, న్యాయం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పారదర్శకంగా సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయింపు

**మందమర్రి టౌన్ నవంబర్ 10 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియా సిఈఆర్ క్లబ్ లో సింగరేణి ఎస్ సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు సోమవారం క్వాటర్స్ కౌన్సిలింగ్ నిర్వహించామని సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కౌన్సిలింగ్ కు మందమర్రి శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియలకు 107 క్వాటర్స్ ప్రకటించగా,87 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, సీనియార్టీ ప్రకారం 18 మంది ఎస్.సి.డబ్ల్యు.ఎ మందమర్రి శ్రీరాంపూర్,బెల్లంపల్లి ఏరియ ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ ట్రైని సివిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తు ప్రణాళికతో కార్యాచరణ సిద్ధం

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి:** రాష్ట్రంలో ధాన్యం రవాణా, దిగుమతిలో లేబర్ కొరత రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ధాన్యం, మొక్కజొన్న, సోయా, పత్తి కొనుగోళ్లపై అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార, మార్కెట్, రవాణా శాఖలు, పౌర సరఫరాల సంస్థ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కార్యదర్శి స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 8,452 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 6,838 కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. మిగిలిన 1,614 కేంద్రాలను అత్యవసరంగా 8 లక్షల 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందని పేర్కొన్నారు. రవాణా, గోదాముల నిర్వహణ, కార్మికుల లభ్యతలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..**

ధాన్యం, పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ పంటల కొనుగోలులో నవంబర్, డిసెంబర్ ముఖ్యమని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు ప్రక్రియ జరగాలని స్పష్టం చేశారు. మొంథా తుఫాను ప్రభావంతో 1.10 లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయాయని, రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో వారికి అన్ని విధాల అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. రైతుకు నష్టం లేకుండా, కొనుగోలు కేంద్రాల్లో తొందరగా, పారదర్శకంగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కౌలు రైతులకు మ్యాపింగ్, ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, క్లిష్టత లేకుండా సౌకర్యవంతంగా చేయాలని స్పష్టం చేశారు.

సీఎస్ రామ కృష్ణారావు మాట్లాడుతూ.. రైతు కష్టానికి ఫలితం వచ్చే సమయని ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా కొనుగోలు చేయాలని సూచించారు. చెల్లింపులు త్వరగా జరగడానికి వీలుగా తక్షణమే ట్యాబ్ ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. తుఫానుకు తడిసిన పంటలు కొనుగోలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని రైతులు తేమ శాతం తగ్గించుకొని కొనుగోలు కేంద్రాలకు వెళితే ఇబ్బందులు ఎదురవకుండా ఉంటుందని తెలిపారు. తడిచిన కాటన్, సోయా కొనుగోలు చేయాలని సిసిఐ ని కోరుతామని తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలకు దగ్గరలో మిల్లులు మ్యాపింగ్ చేయాలనీ 48 గంటలలో రైతులకు డబ్బు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుతో సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పత్తి కొనుగోలుకు 4 సీసీఐ కేంద్రాలు ప్రారంభించగా, మరో కేంద్రం ఏర్పాటు ప్రక్రియలో ఉందని తెలిపారు. మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల్లో ఇప్పటికే వరి కోతలు జరుగుతున్నాయనీ, ఈ వారంలో మిగిలిన మండలాల్లో కూడా కోతలు ప్రారంభం అయ్యే అవకాశం ఉన్నందున కానుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, సహకార అధికారి వాల్య నాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, రవాణాశాఖ అధికారి సంధాని తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో బినామీ డ్యూటీలు..!?

**ఉస్మానియా(క్రైమ్ మిర్రర్):** డాక్టర్ దగ్గర, లాయర్ దగ్గర అబద్దాలు చెప్పొద్దంటారు.. కానీ నిజానికి డాక్టరే ఒక అబద్ధమని తెలిస్తే.. ప్రజల ప్రాణాలు కాపాడే ప్రభుత్వ ఆసుపత్రిలలో, నకిలీ, బినామీ వ్యక్తులు ఉద్యోగాలు చేస్తూ, ప్రజల ప్రాణాలను గాలికి వదిలేస్తున్నారన్న చర్చ జోరుగా సాగుతుంది.. ఉద్యోగం ఒకరిది అయితే, ఆసుపత్రిలో పనిచేసే వ్యక్తులు వేరేవారు ఉండడం, సభ్యసమాజం తలదించుకునేలా చేస్తుంది.. తెలంగాణ రాష్ట్రంలో గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు పెట్టింది పేరు.. ఇవి పేద ప్రజల పాలిట కల్పవృక్షాలనే చెప్పుకోవాలి.. అలాంటి ఉస్మానియా ఆస్పత్రిలో, బినామీ వ్యక్తులు, ఉద్యోగాలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది..! ఒకరికి బదులు మరొక్కరు పనిచేయటం, ఉస్మానియాలో ఆనవాయితీగా వస్తుందని అంటున్నారు స్థానికులు..! రిజిస్టర్ లో ఒకరి పేరు ఉంటే, ఉద్యోగం మరొక్కరు చేస్తూ సంతకాలు పెడుతున్నారని తెలుస్తుంది..! ప్రస్తుతం ఉస్మానియాలో వార్డు బాయ్ ల తారుమారుపై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..! పోస్టింగ్ కావాలన్నా, హాజరు పడాలన్నా, దేని లెక్క దానిదేనని అనుకుంటున్నారు..! కనీస విద్యార్హత లేని వారిని హెల్త్ ఇన్స్పెక్టర్ గా, చలామని చేయడం విడ్డూరమంటున్నారు ప్రజలు..!? ఈ తతంగంపై ఆర్ఎంఓ, సూపరిండెంట్లపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ప్రజలు.!? వారికి తెలియకుండానే ఇదంతా జరుగుతుందా అంటూ ప్రశ్నిస్తున్నారు..! ఇప్పటికైనా ఒకరికి బదులు మరొక్కరు, ఉద్యోగం చెయ్యడం, కనీస విద్యార్హత లేని వారికి, బాధ్యతలు ఇవ్వడంపై నిఘా పెట్టి, చర్యలు తీసుకోవాలని నిపుణులు కోరుతున్నారు..! నిజానిజాలపై ఆరాతీసి, మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్త పడాలని, అధికారులను కోరుతున్నారు ప్రజలు..

**పూర్తి వివరాలతో మరో క్రైమ్ మిర్రర్ కథనం ద్వారా మీ ముందుకు..**

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది..**

## విద్యార్థులు అనుకున్న లక్షాలను సాధించేందుకు కష్టపడాలి

**- మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి**

**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కష్టపడాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రస్థాయిలో టీచ్ ఫర్ చేంజ్, పేగా సిస్టమ్స్? ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య పోటీల్లో మణికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని మహిమాన్విత(5వ తరగతి) ప్రథమ బమతి సాధించింది. ఈ ప్రతిభకు గుర్తింపుగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డి.హరిచందన విద్యార్థినికి ల్యాప్‌టాప్ బమతిగా అందించారు. ఈ విజయాన్ని పురస్కరించుకోని సోమవారం మణికొండ మాజీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని అభినందించి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా గొప్ప ప్రతిభ కలిగి ఉన్నారన్నారు. వారిని గుర్తించి సరైన మార్గదర్శకత్వం అందిస్తే వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధిస్తారన్నారు. ఇలాంటి పేద, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడంలో తాము ఎల్లప్పుడు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధశరథ్‌నాయక్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రావణ్‌కుమార్, గంగాధర్, ఉపాధాయయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు హాజరైన హీరో రమాకాంత్, డి.ఎస్.ఎ ప్రెసిడెంట్ ఎన్విటి..

■ ఆయుష్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలు..



**దేవరకొండ టౌన్ నవంబర్ 10 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణంలో వైష్ణవి ఫంక్షన్ హాల్లో ఆదివారం రోజు ఆయుష్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ కరాటే పోటీలకి ముఖ్య అతిథులుగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టి, మరియు సముద్రుడు సినిమా హీరో రమాకాంత్, ఆర్గనైజర్ చైతన్య కరాటే మాస్టర్, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కరాటే మాస్టర్స్ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేసినారు. ఈ సందర్భంగా హీరో రమాకాంత్, మరియు ఎన్ వి టి మాట్లాడుతూ.. దేవరకొండ క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. దేవరకొండ నియోజకవర్గం లో ఎంతోమంది నైపుణ్యం ఉన్న క్రీడాకారులు కళాకారులు ఉన్నారని వారికి సరైన వనరులు గాని క్రీడా మైదానాలు గాని లేకపోవడం దేవరకొండ దురదృష్టం అని ఈ సందర్భంగా వారు అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసినారు. హీరో రమకాత్ మాట్లాడుతూ.. ఆయుష్ కరాటే అకాడమీ ఫౌండర్ చైతన్య మాస్టర్ నిర్వహించిన నేషనల్ ఛాంపియన్షిప్ పోటీల కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, ప్రతి ఒక్క కరాటే విద్యార్థి తమ తమ నైపుణ్యాలను ప్రదర్శించారని వారికి అభినందనలు తెలియజేశారు. అలాగే ఎన్ వి టి మాట్లాడుతూ.. దేవరకొండకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సముద్రుడు సినిమా లో హీరోగా నటిస్తున్న మూవీ మంచి ఆదరణ పొంది రమాకాంత్ హీరో సక్సెస్ కావాలని సినిమా సూపర్ డూప్ హిట్ కావాలని ఈ సందర్భంగా అన్నారు. హీరో రమాకాంత్ మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఈ నియోజకవర్గంలో ఉన్న క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటానని ఏ అవసరం వచ్చిన తనని కలువచ్చని ఈ సందర్భంగా వారు అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన కరాటే మాస్టర్ చైతన్యని వీరిద్దరూ అభినందించినారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, అంజి గౌడ్, అనిల్, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కరాటే మాస్టర్ గోపి, శేఖర్, రాంబాబు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య రక్షణకు సీఎం సహాయ నిధి ఓ వరం


- లక్కారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య
- వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి



**చౌటుప్పల్.నవంబర్ 10. క్రైమ్ మిర్రర్:** పేదల ఆరోగ్య రక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఓ వరమని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. సోమవారం లక్కారం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలోని ఏడుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన 3,90,500 వేల రూపాయల చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొని మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిది వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, ఎస్కే జానీ బాబు, వర్కాల కుమార్, మాదాని గోపాల్, తూర్పునూరి రవి గౌడ్, పస్తం గంగారాములు, పెద్దగోని రమేష్ గౌడ్, మల్లిగ మల్లేష్, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మూగబోయిన జయ జయహే తెలంగాణ

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి సత్యనారాయణ ఒక ప్రకటనలో జయ జయహే తెలంగాణ బదులే ఎరుగని జ్ఞానం తన జ్ఞానంతో ప్రపంచా నికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి అందెశ్రీ వారు ఇక లేరు అనే మాట యావత్ తెలంగాణ దిగ్భ్రాంతికి లోనైనది, ఆయన అందించిన జయ జయహే తెలంగాణ ఎందరికో స్ఫూర్తిదాయకం అందెశ్రీ అని అన్నారు. మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు మచ్చుకైనా లేదు మానవత్వం ఉన్నవాడు అనేటువంటి ఎన్నో గీతాలు రచించినటువంటి అద్భుత కవి ఇక లేరు అనేది జీర్ణించుకోలేకపోతున్నాము, అశ్రునయానాలతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకి నా ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తున్నాను.



# ఘనంగా కె ఆర్ సి ఫౌండేషన్ చైర్మన్ కర్నె రవి చరణ్ జన్మదిన వేడుకలు

- జన్మదినం సందర్భంగా చెరువుగట్టులో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన
- కర్నె రవిచరణ్ వీరాభిమానులు




**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 10(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత, ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కుమారుడు కె.ఆర్.సి ఫౌండేషన్ చైర్మన్ కర్నె రవి చరణ్ జన్మదినం సందర్భంగా చౌటుప్పల్ లో కె.ఆర్.సి ఫౌండేషన్ సభ్యులు బిఆర్ఎస్వి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం కర్నె రవి చరణ్ వీరాభీమానులు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్వీ నాయకులు బంగారు వెంకటేష్,బిఆర్ఎస్వీ చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు ఊదరి రాకేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శివాలయం దగ్గర ఎంతో మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డిఎల్ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ దాసరి లవలేష్, బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండలం నాయకులు ఉప్పు కృష్ణ, బిఆర్ఎస్ నారాయణపురం మండలం నాయకులు రవి శంకర్,గంగాదేవి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలి

- సిఐటియు జిల్లా నూతన కోశాధికారిగా ఎండి పాషా నియామకం



**చౌటుప్పల్. నవంబర్ 10. క్రైమ్ మిర్రర్ :** లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా నూతన కోశాధికారి ఎండి పాషా అన్నారు. సోమవారం రామన్నపేటలో జరిగిన సిఐటియు జిల్లా మహాసభ లో నూతనంగా కోశాధికారిగా ఎన్నికైన సందర్భంగా ఎండి పాషా మాట్లాడుతూ... 12 గంటల పని దినాన్ని వ్యతిరేకించి వేల మంది తమ ప్రాణాలర్పించి 8 గంటలు సాధించుకున్నటువంటి పని సమయాన్ని ఈనాడు కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ తీసుకువచ్చి పని సమయాన్ని పెంచాలని చూస్తుందని అన్నారు. పని గంటల పెంచే లేబర్ కోడును రద్దు చేయాలని అన్నారు. రామన్నపేట లో జరిగిన మహాసభలలో కార్మికుల సమస్యలు ఉద్యమాలపై చర్చించడం జరిగిందని వివరించారు .ఈ మహాసభలలో చౌటుప్పల నుండి ఎన్నికైనటువంటి జిల్లా కమిటీ సభ్యులుగా ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, కలకుంట శివ కుమార్, చీమ కండ్ల శ్రీరాములు, జొన్న కంటి దేవయ్య, ఎన్నికగావడం జరిగిందన్నారు.



## చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**జిల్లాస్థాయి అండర్ -17 క్రీడల్లో తూప్రాన్ పేట ఎంజేపీటీ బాలుర పాఠశాలకు ఖోఖో లో ద్వితీయ, క్రమశిక్షణలో ప్రథమ స్థానాలు...**

**ఎంజేపీటీ బాలుర పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్**

**చౌటుప్పల్.నవంబర్ 10. క్రైమ్ మిర్రర్ :** పట్టుదల,శ్రద్ధ అనేది క్రీడల వల్ల అలవడుతాయని ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలో రాణించాలని ఎం.జే.పీ.టీ బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ అన్నారు. హైదరాబాద్ జిల్లా శామీర్ పేట బాయ్స్ పాఠశాలలో ఈనెల 6 నుండి 8 వరకు జరిగిన హైదరాబాద్ జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025 -26 అండర్ -17 క్రీడోత్సవాలలో చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు పాల్గొని ఖో ఖో లో ద్వితీయ స్థానం, క్రమశిక్షణ విభాగంలో ప్రథమ స్థానం లో విజయం సాధించినట్లు ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. ఖోఖో లో విజయం సాధించిన విద్యార్థులలో 9వ తరగతి చెందిన టీ తేజ, ఎం శ్రీనివాస్, జి శివ, బి సోమేశ్వర్, బి ప్రవీణ్, కే కార్తీక్, ఎం సురేష్, సి నవీన్, బి రామ్ చరణ్ లు ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను క్రీడలో తీర్చిదిద్దిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్రావు, వెంకటేష్ లను, విద్యార్థులను రంగారెడ్డి జిల్లా ఆర్ సి ఓ బి రాజేష్ హైదరాబాద్ జిల్లా డి సి ఓ కే వెంకట్రావు, ప్రిన్సిపాల్ సుధాకర్, ఏటిపి షబానా బేగం, పాఠశాల,కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

## మరకత శివలింగాన్ని దర్శించుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య

**శంకర్‌పల్లి: నవంబర్ 10:** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక సోమవారం ఉదయం బ్రహ్మ ముహూర్తమున హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఆలయ నిర్వాహకులు ఆమెను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్తీక సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యుడు హన్మంతు, అర్చకులు సాయి శివ, ప్రమోద్, వీరేష్ ఉన్నారు.



# వై ఆర్ జి కేర్ లింకు వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

**హెచ్ఐవి అనే వ్యాధి అంటు వ్యాధి కాదు : జోనల్ సూపర్వైజర్ బాల జ్యోతి...**

**దేవరకొండ టౌన్ నవంబర్ 10 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** సోమవారం రోజు డిండి మండలం లోని గోన బోయినపల్లి గ్రామంలో వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ సంస్థ వారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జోనల్ సూపర్వైజర్ బాలజ్యోతి మాట్లాడుతూ... హెచ్ఐవి ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని అంటించుకుంటేనే వ్యాపించే వ్యాధి అని తెలియజేశారు. ఈ వ్యాధి హెచ్ఐవి వచ్చిన వారితో కలిసి జీవించడం వల్ల కానీ వారితో షేక్ అండ్ ఇవ్వడం వల్ల కానీ, వారు వాడిన మరుగుదొడ్లు ఇతరులు వాడటం ద్వారా కానీ, వారిని కుట్టిన దోమ ఇతరులను కుట్టడం ద్వారా గాని ఈ వ్యాధి వ్యాపించదు అని అన్నారు. కావున అలాగే హెచ్ఐవి మరియు 18-50 వయసులోపు వారు తప్పనిసరిగా ఆరు నెలలకు ఒకసారి హెచ్ఐవి పరీక్షలు చేయించుకుని వారి యొక్క స్థితిని తెలుసుకొని ఉండాలని చెప్పడం జరిగింది. ముఖ్యంగా హెచ్ఐవి నాలుగు విధాలుగా వ్యాపిస్తుందని అసురక్షిత లైంగిక సంబంధాల ద్వారా గాని, కలుషిత సోదరులు సిరంజిల ద్వారా గాని, కలుషిత రక్త మార్పిడి ద్వారా గాని, హెచ్ఐవి సోకి గర్భవతి అయిన తల్లి నుండి




బిడ్డకు వ్యాపించే అవకాశం ఉందని తెలియజేయడం జరిగింది. హెచ్ఐవి వ్యాధి అనేది ముఖ్యంగా ఒక్క రక్త పరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారణ అవుతుందని తెలియజేయడం జరిగింది. ఈ వ్యాధి హెచ్ఐవి సోకిన వారి రక్తం ఇతరుల రక్తంతో కలిసినప్పుడు మాత్రమే వ్యాపిస్తుంది. అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ హిమవర్ష , మరియు గ్రామ ఏఎన్ఎం చంద్రకళ మరియు ఆశా కార్యకర్త వెంకటమ్మ , లింకు వర్కర్ రజిత మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ పార్టీ

**సిపిఐ రాష్ట్రవ్యాప్త బస్ జాతను జయప్రదం చేయండి**

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**

**చౌటుప్పల్.నవంబర్ 10. క్రైమ్ మిర్రర్ :** సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే బస్సు జాతను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. సోమవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడుతూ... డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున అఖిలభారత స్థాయి 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభ విజయవంతం కోసం రాష్ట్రవ్యాప్తంగా మూడు బస్సు జాతాలు నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించనున్నామని అన్నారు. ఈ జాతాలలో రెండవ విడత బస్ జాత ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆధ్వర్యంలో 15 వ తేదీన గద్వాలలో ప్రారంభమై 19వ తేదీన చౌటుప్పల్ పట్టణానికి ఈనెల 19వ తేదీన చౌటుప్పల్ పట్టణానికి జాత రావడం జరుగుతుందని తెలిపారు. ఈ జాతకు పార్టీ శ్రేణులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని అన్నారు. వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా సాగిన భారత స్వాతంత్రోద్యమంలో అనేక నిషేధాజ్ఞలు ఎదుర్కొని స్వాతంత్రం మాజన్మహక్కని అనేకమంది వీరులను దేశం కోసం అర్పించిన పార్టీ సిపిఐ పార్టీ అని తెలిపారు. ఈ దేశంలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలలో పార్టీ త్యాగాలు చేసిందని పేర్కొన్నారు. పేద ప్రజల హక్కుల కొరకై వారి గొంతుగా నిలబడ్డ సిపిఐ పార్టీ ఈ




దేశంలో అట్టడుగు వర్గాల ప్రజల తరఫున, దోపిడి, పెట్టుబడిదారుల వర్గాల ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించిందని గుర్తు చేశారు . ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది రక్తతర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని వారు పేర్కొన్నారు. ఈ తరుణంలో నిర్వహించే సిపిఐ శతజయంతి ముగింపు ఉత్సవాలకు ప్రజలు శ్రేయోభిలాషులు అన్ని వర్గాల వారు సహకరించి విజయవంతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, ఎల్లంకి మహేష్, టంగుటూరి రాములు,దాసరి అంజయ్య, రోషణగారి అంజయ్య, బద్దుల సుధాకర్, నీళ్ల బిక్షపతి, రొండి నర్సింహా, కడవేరు కౌసల్య, కుంటి పాపయ్య, బోయిని యాదయ్య లు పాల్గొన్నారు.

# నూతన ఎంపీవోగా సైదా అర్జుమన్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీవోగా బాధ్యతలు స్వీకరించిన సైదా అర్జుమన్ భానుని మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని,నూతన ఎంపీవో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి,నిరంజన్ అలీ, రాధాకుమార్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద ఆడబిడ్డ పెండ్లికి బియ్యం అందజేసిన

- మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్
- పిటిఎన్ సేవ ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వెంకంభావి తండ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రమావత్ వెంకటేష్ లక్ష్మి దంపతుల ప్రథమ కుమార్తె శాంతి వివాహానికి వెంకంభావి తండా మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు పానుగోతు పాండురంగ నాయక్ శోభ దంపతులు,పి.టి.ఎన్ సేవ ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్ ఒక క్వింటల్ బియ్యం వివాహానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, సికిలమెట్ల ప్రభాకర్, ఉప్పల ఆంజనేయులు, కరెంటోత్ రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు హోప్ ఆఫ్ హంగర్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం

- ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, నవంబర్ 10 (క్రైమ్ మిర్రర్) :** హోప్ ఆఫ్ హంగర్ సంస్థ నిరుపేద ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్ నగర్ లో నివసించే షేక్ సిరాజ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హోప్ అఫ్ హంగర్ సంస్థ వారి సహకారంతో కార్పొరేటర్ చేతులమీదుగా హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల చెక్కు, నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు, వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తూ, సమాజసేవ చేయాలనే మంచి ఉద్దేశంతో బృందంగా ఏర్పడి ఎంతోమంది పేదవారి బ్రతుకుల్లో వెలుగులు నింపుతున్న హోప్ ఆఫ్ హాంగర్ సంస్థ రానున్న రోజుల్లో కూడా ఇంకా ఎక్కువ మంది పేదవారికి సహాయసహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, రవికిరణ్, కృష్ణారావు, మీరయ్య, షహీరా, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టిగా ఉండి... సమస్యలపై పోరాడాలి

- జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి
- ఇండ్ల స్థలాలు ఇండ్లు సాధించుకోవాలి
- జర్నలిస్టుల సంక్షేమమే టీడబ్ల్యూజే ఎఫ్ ప్రధాన లక్ష్యం
- రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి** జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలనీ, సమిష్టిగా ఉండి... సమస్యలపై పోరాడి ఇండ్ల స్థలాలు, ఇండ్లు సాధించుకోవాలనీ, జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన లక్ష్యం అని ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటేశ్వర్లు తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. జర్నలిస్టులకు జీతభత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని , జర్నలిస్టు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి కుటుంబానికి మీడియా అకాడమీ నుండి కేవలం లక్ష రూపాయలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నారని ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . మృతిచెందిన జర్నలిస్టు భార్యకు కేవలం 3వేల పెన్షన్ అందిస్తున్నారని ఇకనుండి 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జారీ చేసిన హెల్త్ కార్డులు పనిచేయకుండా పోయాయని పని ఒత్తిడి వలన అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యం పాలవుతురనితెలిపారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు గాలిలో దీపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డ్స్ అందించటం లో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు నివేశ స్థలాలను సంబంధించి పాలసీ ప్రకటించి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీడియా గడ్డు పరిస్థితులను అవగాహన చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన బాధ్యత జర్నలిస్టు యూనియన్ల భుజస్కందాలపై ఉందన్నారు. జర్నలిస్టు సమస్యల సాధన కోసం యూనియన్లకు అతీతంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని, రానున్న రోజులలో మీడియా స్థితిగతులు మరింత జటిలంగా మారనున్నాయని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు సాధించేవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులంతా సమన్వయంతో సమిష్టిగా ఉండాలని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని సూచించారు. జిల్లా కమిటీలలో ఉన్న బాధ్యులు, సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, అదే విధంగా బాధ్యతతో వ్యవహరించి స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అందరూ ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. సమన్వయంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వరరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతల కుమార్ యాదవ్, గాదె రమేష్, కోశాధికారి మండల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కొండ్ర రమేష్, జాయింట్ సెక్రటరీలు తూటిచెర్ల దుర్గయ్య, సుంకరి శ్రీధర్, సామల ధనుంజయ, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, కార్యదర్శి బండి కమలాకర్, కోశాధికారి ఏనుగుల భాస్కర్, ఉపాధ్యక్షులు తిరుపతి, జిల్లా మీడియా కన్వీనర్ పుల్ల సృజన్, కార్యవర్గ సభ్యులు రహీం పాషా, నామాల రమేష్,మంద జోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యాధికారికి వినతి పత్రం అందజేత

**చౌటుప్పల్.నవంబర్ 10. క్రైమ్ మిర్రర్:** గొర్రెల మేకలు పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ ఆధ్వర్యంలో చౌటుప్పల పసుల దావఖానముందు గొర్రెల మేకల పెంపకం దారులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ రెడ్డికి సోమవారం గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీవాలకు గత రెండున్నర సంవత్సరాల నుండి నట్టల నివారణ మందులు ఇవ్వకపోవడంతో జీవాలు అభివృద్ధి చెందక పెంపకం దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయిస్తూ మందులను కొనుగోలు చేస్తూ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం తక్షణమే గొర్రెల జీవాలకు నట్టల మందు వ్యాక్సినేషన్ అందించాలని కోరారు. మండల వద్దనే వైద్యం చేయాలని కోరుతూ దావఖానముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం మండల పశు




వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ, సంగం జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం, చౌటుప్పల మండల అధ్యక్షులు భీమనగొని బాలరాజు, నాయకులు గజ్జి పాండు, గడగోటి జంగయ్య, బాలం పవన్,బెడద ప్రకాష్, బొంత వెంకటేశం,పర్ని శ్రీను రెడ్డి,అరిగే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ కమిటీ చైర్మన్ ధర్మకర్తలకు ధన్యవాదాలు తెలిపిన ఆలయ ఈవో

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సంవత్సర కాలం పాటు దేవస్థానం అభివృద్ధిలో మరెన్నో ఇతర కార్యక్రమాలలో తమ విలువైనటువంటి



సేవలు అందించిన చైర్మన్,ధర్మకర్తలు అందరికి కూడా పదవి ముగుస్తున్నందున సదర్భంగా సహకారం అందించినందులకు ధన్యవాదములు తెలియజేస్తూ, దేవస్థానం, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు ఒక ప్రకటన విడుదల చేశారు.

# సిపిఐ 100 వసంతాల ముగింపు బహిరంగ సభకు వేలాదిగా తరలుదాం

**యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి...**



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో మంచాల సైదులు అధ్యక్షతన సీపీఐ మండల సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే సిపిఐ 100 వసంతాల ముగింపు బహిరంగ సభకు వేలాదిగా తరలి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు అనేక ప్రజా సమస్యలపై పోరాటపటిమను కొనసాగిస్తూ అనేక దశలలో ఉద్యమాలను నిర్వహించిన చరిత్ర ఎర్రజెండాకు మాత్రమే ఉందని అన్నారు. ప్రజా పోరాటాల ద్వారా సాధించుకున్న విజయాలను, అపయజాలను వీరుల త్యాగాలను, వారు నెరవేర్చిన ఆశయాలను నెమరు వేసుకుంటూ అమరుల త్యాగాల పునాదుల మీద పునీతమైన ఈ ఎర్ర జెండా నీడన పనిచేస్తున్న అనేక శ్రామిక జనావళికి చరిత్ర తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏకైక పార్టీ ఎర్రజెండేనని, నేడు సమాజంలో జరుగుతున్న అనేక పరిణామాలకు దిక్సూచి కమ్యూనిస్టులేనని తెలిపారు. మొన్నటికి మొన్న అగ్రరాజ్యమైన అమెరికా లో కమ్యూనిస్టు నాయకుడిని ఎన్నుకొని మేయర్ గా గెలిపించి నిలబెట్టారని గుర్తు చేశారు. భవిష్యత్తులో కమ్యూనిస్టులు పరిపాలించే రోజులు అదే దగ్గరలో ఉన్నాయని పూర్వ వైభవాన్ని తెచ్చే దిశగా నేపాల్ కమ్యూనిస్టు పార్టీలు ఏ విధంగా అయితే ఏకమయ్యారో.. అదే విధంగా భారత దేశంలో కమ్యూనిస్టులు ఏకమైనట్లయితే తిరుగుండదని అన్నారు. ఈనెల 19న సిపిఐ 100 వసంతాల సందర్భంగా సంస్థాన్ నారాయణపురం కు విచ్చేస్తున్న ప్రచార జాతకు అపూర్వ స్వాగతం పలికి విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ ,సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు మంచాల జంగయ్య, సుర్వి నరసింహ, పల్లె మల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, సిపిఐ పార్టీ శాఖ కార్యదర్శులు కొప్పు సుధాకర్, కొర్ర శంకర్, గుండు నరసింహ, బద్దుల పెంటయ్య, నాను నాయక్, మోత్యా నాయక్, శ్రీను, మారగోని జంగయ్య, భీమనపల్లి గాలయ్య, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలదారులకు నిత్య అన్నదానం ప్రారంభం



**చౌటుప్పల్.నవంబర్10. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ బాలాజీ పురపాలక కేంద్రంలోని రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్నదానం కార్యక్రమమును చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ దంపతులు వారి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు.అయ్యప్ప స్వామి మలాదరులకు అన్నదానం కార్యక్రమము చేయడం తమ పూర్వజన్మ సుకృతంగా, అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. అయ్యప్ప మాలదారుల కుటుంబాలకు ఆశీస్సులు, అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని కోరారు.మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు, శివదీక్ష, హనుమాన్, అయ్యప్ప దీక్ష మాలదారులు నియమ నిష్ఠలతో దీక్ష పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, అన్నదానం నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్, సన్నిధానం గురుస్వామి,చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్, చెవగొని మహేష్ గౌడ్, స్వాములు మార్గం శేఖర్ యాదవ్, అందొజు సన్నిధ్ చారి,పోల్దాస్ రాజు, దాసరి మురళిస్వామి, బందరపు శివగౌడ్,చెరుకు చైతన్న, ఆలయం కమిటి మెంబెర్స్, చౌటుప్పల్ మున్సిపాలిటీ రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందేశ్రీ కి ఘన నివాళి



**ఆత్మకూరు(ఎం), నవంబర్ 10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత ప్రముఖ తెలంగాణ వాగ్గేయ కారుడు లోక కవి గా పేరుగాంచిన కవి రచయిత అందే శ్రీ చిత్ర పటానికి ఆత్మకూర్ (ఎం) మాండల కేంద్రం లో సామాజిక ఉద్యమ నాయకుల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల ఆకలి పేగుల బాధలు, ఉద్యమ భావాలను తన పాటల, రచనల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి తెలంగాణ లో ప్రతి హృదయాన్ని ఉద్యమం వైపు నడిపించిన అందేశ్రీ మరణం జీర్ణించుకోలేక పోతున్నామని ఆయన మరణం తెలంగాణ సాహితి లోకానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల సామాజిక ఉద్యమ నాయకులు ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు నల్ల చంద్ర స్వామి మాదిగ, తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు ఎలిమినేటి నగేష్, చామపురం వెంకన్న మాల, గంధమల్ల ముత్తయ్య మాదిగ, సామ బుచ్చిరెడ్డి, సుంచు భాస్కర్ మాదిగ, యేశబోయిన నర్సింహ్మా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి అజారుద్దీన్ ని సన్మానించిన

**మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీంషరీఫ్**

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 10(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నూతనంగా తెలంగాణ రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి గా సచివాలయంలో బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ అజారుద్దీన్ ను శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీంషరీఫ్.ద

# మంట కలిసిన మానవత్వం..! ఆడపిల్ల అనేది పాపమా..?



**మిర్యాలగూడ, నవంబర్ 10 (క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా మిర్యాలగూడలో రోమాంచితమైన ఘటన వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని విద్యానగర్‌కి వెళ్లే సబ్‌జైల్ రోడ్‌పై ఓ కుక్క శిశువు మృతదేహాన్ని నోట పట్టుకుని తిరుగుతుండడాన్ని చూసిన స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే విషయాన్ని వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు.మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక పరిశీలనలో అది నెలలు నిండని ఆడ శిశువు మృతదేహమని గుర్తించారు. ఘటనపై పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఆడబిడ్డ కావడంతోనే అబార్షన్ చేసి పారేసి ఉంటారన్న అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. మానవత్వాన్ని ప్రశ్నార్థకంగా మిగిల్చిన ఈ ఘటన పట్టణంలో తీవ్ర కలకలం రేపింది.

# అంగన్వాడీ కేంద్రం లో అక్షరాభ్యాస కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్, పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల అంగన్వాడి కేంద్రం -2లో అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ ఎడ్ల ఉమారాణి,ఆయా ఎమ్. రాజ్యలక్ష్మి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# భట్రాజు కులస్తులకు అండగా ఉంటా

- మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్..
- ఘనంగా వనభోజన మహోత్స వేడుకలు..





**కుత్బుల్లాపూర్, నవంబర్ 10 (క్రైమ్ మిర్రర్) :** భట్రాజు కులస్తులు చట్టసభలలో ప్రాతినిధ్యం వహించాలని ఆ దిశగా సంఘటిత మవ్వాలని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు.ఆదివారం గాజుల రామారం డివిజన్ పరిధి నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ప్రాంగణంలో భట్రాజు సంఘం మేడ్చల్ జిల్లా శాఖ,కుత్బుల్లాపూర్ శాఖ ల ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనం మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భట్టు దీవెన బ్రహ్మ దీవెన అని పండిత విద్వాంసులుగా ఎంతో ప్రాచుర్యం గల కులమన్నారు.కులస్తులందరూ సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.చట్టసభల్లో ప్రతినిధ్యం వహించి ఆ దిశగా ఐక్యం కావాలని సూచించారు. భట్రాజు సంఘ భవన నిర్మాణం కోసం తన వంతు సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.వనభోజన వేడుకలు ఐక్యతకు నిదర్శమన్నారు.మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కూరపాటి కరుణాకర్ రాజు,లోలబట్టు కృష్ణంరాజు లు మాట్లాడుతూ కులస్తులందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలనే సంకల్పంతో ఇటువంటి వనభోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనంతరం కీర్తి శేషులు వూడిమూడి విజయలక్ష్మి నారాయణరాజు శారద దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఊడిమూడి రాఘవరాజు తోపాటు కృషి హై స్కూల్ అధినేత పోరంకి శ్యామ్ ప్రసాద్ రాజు వారి అమ్మ వనజ కుమారి గారి జ్ఞాపకార్థం ఇంటర్,డిగ్రీ బీ.టెక్ లలో ఉత్తమ ఫలితాలు సాధించిన భట్రాజు కుల విద్యార్థులకు "మెరిట్ విద్య స్కాలర్షిప్" లను గాజుల రామరం కార్పొరేటర్ రావుల శేషగిరి,బిజెపి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె.శేఖర్ యాదవ్,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి,సంఘ సభ్యులతో కలిసి ఎంపీ.చేతుల మీదుగా అందజేశారు.అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వి.వి.ఎల్.నరసింహారాజు,చక్రాల రేవతి నంద్ భట్,జిల్లా కోశాధికారి ఏనుగుదాటి శివాజీ రాజు,సంఘ సభ్యులు సరికొండ శ్రీనివాసరాజు,వీణ వీరంరాజు,వెంగల్ రాజు శ్రీనివాసరాజు,వి.వి.రాఘవ రాజు,మోగసాటి సుధీర్ కుమార్ రాజు,వేమరాజు శేషంరాజు,బాహటం కృష్ణార్జున రాజు,దురేందర్ రాజు,కూరపాటి శ్రీ రామరాజు,సరస్వతి నరేందర్ రాజు,సరస్వతి అశోక్ రాజు,కుత్బుల్లాపూర్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు,తంగేళ్ల రాధాకృష్ణ భట్,సరికొండ పాపరాజు,మహిళ ప్రతినిధులు ఏనుగుదాటి పరమేశ్వరి,తంగేళ్ల సుజాత,ఊడిమూడి సత్యవాణి సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

- రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలి
- బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి
- రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని వీడాలని డీసీపీ కోటిరెడ్డి హెచ్చరిక





**బాలానగర్, నవంబర్ 10 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇటీవల జగద్గిరిగుట్టలో రౌడీషీటర్ దారుణ హత్య దృశ్య సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపీస్, ఆదేశాలమేరకు నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బాలానగర్ ఇంచార్జ్ డీసీపీ కోటి రెడ్డి, ఐపీస్, బాలానగర్ డివిజన్ పరధిలోని సుమారు 20 మంది యాక్టీవ్ రౌడీ షీటర్లకు బాలానగర్ ఏసీపీ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. బాలానగర్ ఏసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసినా సమావేశంలో బాలానగర్ డివిజన్ పరధిలోని రౌడీ షీటర్లకు డీసీపీ కోటి రెడ్డి, రౌడీ షీటర్లు సత్రృవర్తనతో మెలగకుండా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే సిపి అవినాష్ మొహంతి సూచనల మేరకు చట్టపరమైన చర్యలు నగర బహిష్కరణ, పీడీ యాక్ట్ నమోదు చేయటంతోపాటు, బైండోవర్ చేయనున్నట్టు, పాత నేరాలలో పొందిన బెయిల్ ను రద్దుచేయనున్నట్లు తెలిపారు. మంచి ప్రవర్తనతో ఉంటే కుటుంబాలు సంతోషంగా ఉంటాయని, దానితో పాటు సమాజంలో గుర్తింపు పెరుగుతుందని సూచించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు, నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. చెడు నడక కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా 20 మంది రౌడీ షీటర్లను డీసీపీ కోటి రెడ్డి ఎదుట పోలీసులు బైండోవర్ చేశారు. అనంతరం బాండ్ పేపర్పై రౌడీ షీటర్ల చట్ట వ్యతిరేక పనులు చర్యలు చేపట్టబోమని లిఖిత పూర్వకంగా హామీ తీసుకొని, రూ. 2 లక్షల సొంతపూచి కత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, జీడిమెట్ల డిఎస్ఐ శ్యామ్ బాబు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలన.

**బాధితులకు సత్వర న్యాయానికి చర్యలు- ఎస్పీ శరత్ చంద్ర పవార్..**



**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):-** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డేలో బాగంగా, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన, దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

# కాలనీలో నెలకొన్న డ్రైనేజ్ సమస్య పై ధర్నా చేసిన కాలనీవాసులు

- స్పందించి పనులు ప్రారంభించిన కమిషనర్

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్లోని ఏజీఆర్ కాలనీలో గత ఆరు నెలలుగా డ్రైనేజీ సమస్య నెలకొందని ఈ డ్రైనేజ్ సమస్యకు పరిష్కార దిశగా నిధులు మంజూరు చేయాలంటూ ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి అధికారులకు సూచించడంతో నిధులు మంజూరు కావడం జరిగిన పనులు చేపట్టకపోవడంతో ఏజీఆర్ కాలనీ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో కాలనివాసులు రోడెక్కి ధర్నా నిర్వహించడమే కాకుండా బడంగ్పేట్ కార్పొరేషన్ కార్యాలయం ముందు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు భీమిడి జంగారెడ్డి హాజరై మాట్లాడుతూ ఏజిఆర్ కాలనీలో డ్రైనేజ్ సమస్య గత 6 నెలలుగా ఉందని దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా నిధులు మంజూరు అయ్యావని పనులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని ప్రశ్నిస్తూ రోడ్డు మీద మురుగునీరు ప్రవహించడంతో ఇక్కడి ప్రజలు అనారోగ్యం పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా కార్యక్రమానికి స్పందించి డి ఈ వెంకన్న, కార్యాలయ మేనేజర్ శ్రీధర్ రెడ్డి ధర్నా స్థలానికి వచ్చి పనులు వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. పనులు ప్రారంభిస్తున్నందుకు కమిషనర్ సరస్వతి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, తదితర సిబ్బందికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆయిల్ పామ్ లాభసాటి పంట.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఆయిల్ పామ్ పంట సాగుపై సహకార సంఘాల డైరెక్టర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి )నవంబర్10:** ఆయిల్ పామ్ సాగు లాభసాటి పంట అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం జిల్లా ఉద్యానవన, సహకార శాఖ, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సహకార సంఘాల డైరెక్టర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆధునికీకరణ, మారుతున్న సాంకేతిక ను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయాన్ని దృఢంగా, లాభదాయకంగా మార్చే అవగాహన రైతులకు కల్పించాలన్నారు. రైతులు వరి, వరి నుండి పత్తి, మిర్చి, కూరగాయలు సాగు చేస్తున్నట్లు, ప్రకృతి వైపరిత్యాలు, ఆకాలవర్షాలు, కోతులు, చీడపీడల సమస్యలతో నష్టాల పాలు అవుతున్నారని అన్నారు. వైవిధ్య పంటల వైపు రైతులు మళ్లడానికి చాలా ఆలోచన చేస్తారన్నారు. నష్టం ఎట్టి పరిస్థితుల్లో సంభవించడానికి ఆస్కారం లేని పంట ఆయిల్ పామ్ అని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు అధిక లాభాలు కల్గిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ దిగుబడి ఎక్కువగా వస్తుందని, మార్కెట్ లో డిమాండ్ ఉండి, మంచి రేటు వస్తుందని, సమస్యలు తక్కువగా వుంటాయని, లేబర్ ఖర్చు తక్కువని అన్నారు. ఒకసారి పంట వేస్తే 30 సవత్సరాల పాటు కల్పతరువులా దిగుబడి ఇస్తుందని అన్నారు. దేశంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ఆయిల్ పామ్ ఆవశ్యకత ఉంటే, ప్రస్తుతం 2 నుండి 3 లక్షల మెట్రిక్ టన్నుల సాగు మాత్రమే జరుగుతుందన్నారు. ఇతర దేశాల నుండి ఆయిల్ పామ్ దిగుమతికి ఏటా 70 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అదే పంట డిమాండ్ ను బట్టి మన దగ్గరే సాగుచేస్తే, దేశం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ అన్నారు. రాను రాను ఆయిల్ వినియోగం రోజు రోజుకు పెరుగుతుందని, డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ సాగు మంచి ఆదాయం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు వైరా నియోజకవర్గంలో చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారని, సత్తుపల్లి, పాలేరు నియోజకవర్గాల్లో కొంత వెనుకబడి ఉందని తెలిపారు. వరి నుండి ఆయిల్ పామ్ సాగుకు వెళ్లే విధంగా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ ఇస్తుందని, డ్రిప్, ఏడాదిపాటు నిర్వహణకు సహకరిస్తుందని కలెక్టర్ అన్నారు. దిగుబడి 4వ సంవత్సరం నుండి వస్తుందని, అప్పటి వరకు అంతరపంటల ద్వారా ఆదాయం పొందవచ్చని అన్నారు. సాగులో సమస్యలు పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాకు ఈ సంవత్సరం 14500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని ప్రభుత్వం ఇచ్చిందని, ఇప్పటికే 7 వేల పైచిలుకు లక్ష్యం సాధించినట్లు అన్నారు. ప్రతి సహకార సంఘ డైరెక్టర్ 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించాలని, రైతులను చైతన్య పరచి, లాభసాటి ఆయిల్ పామ్ పంట వేసేలా ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు ఆయిల్ పామ్ సాగు విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డీసీఓ గంగాధర్, వ్యవసాయ సహకార సంఘాల డైరెక్టర్లు, ఉద్యానవన, సహకార శాఖల అధికారులు, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

# పెద్దిర్ పహాడ్ లో చిరుతపులు సంచారం

**భయాందోళనలో గ్రామస్తులు**

**గాలింపు చర్యలు చేపట్టిన ఫారెస్ట్ అధికారులు**





**నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (క్రైమ్ మిర్రర్):** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని పెదిరుపహాడ్ గ్రామంలో తాండ దగ్గర గుట్టల్లో చిరుతపులులు సంచారం చేస్తున్నాయని తాండావాసులు ఫారెస్ట్ అధికారులకు ఎన్నిసార్లు తెలియచేసిన పట్టించుకోలేదని తాండవాసులు తెలియజేశారు.. సోమవారం రోజు సడన్గా గుట్టల పైన చిరుతపులు దర్శనం ఇవ్వడంతో గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. గ్రామస్తులు మాత్రం బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ఉంటున్నామని అన్నారు. సోమవారం రోజు సాయంత్రం ఫారెస్ట్ అధికారులు తండాకు చేరుకొని పరిశీలిస్తున్నామని గ్రామస్తులకు తెలియజేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఎవరు గ్రామస్తులు బయటకు రావద్దని ప్రజలకు విన్నపించారు. కమలుద్దిన్ ఫారెస్ట్ ఆఫీసర్ గ్రామస్తులు తండావాసులు ఎవరు దయచేసి రాత్రిపూట బయటకు రావద్దని తెలియజేశారు. మంగళవారం రోజు సీసీ కెమెరాలు బోనులు తీసుకొని వస్తామని గ్రామస్తులకు తెలియజేశారు. త్వరలోనే చిరుత పులులను పట్టుకుంటామని ఫారెస్ట్ అధికారి తెలియజేశారు.

# లక్ష తులసి దరార్చన కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం నేరడ గ్రామంలో శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక పునర్వసు నక్షత్రమును పురస్కరించుకొని లక్ష తులసి దరార్చన కార్యక్రమాన్ని కన్నుల పండగ నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు లక్ష్మయ్య, దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ జనార్ధన్, కృష్ణయ్య, గోవర్ధన్ ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు



## లార్డ్స్ స్కూల్లో ఉత్సాహంగా క్రీడో కార్యక్రమం




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్ లోని లార్డ్స్ స్కూల్లో ఉత్సాహంగా క్రీడో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్రీడో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి, లార్డ్స్ విద్యా సంస్థల డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్ పాల్గొని విద్యార్థుల ప్రతిభ పాటవాలు ప్రారంభ విద్యా ప్రయాణం, అభ్యాస విధానాలను గురించి మాట్లాడారు. అందులో భాగంగా లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ క్రీడో కార్యక్రమం వల్ల పిల్లలకు మానసిక ఉల్లాసము, సృజనాత్మకత ఆలోచనలకు దారితీస్తాయంటూ ప్రస్తావించారు. వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడో యొక్క ఉద్దేశం పిల్లల మానసిక అభివృద్ధిని, ఇంగ్లీషు అనర్గళంగా మాట్లాడడానికి ఇవి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. డీన్ సతీష్ మాట్లాడుతూ పేరెంట్స్ కి ఈ కార్యక్రమం వల్ల ఎలాంటి లాభాలు ఉంటాయో పేరెంట్స్ కూడా ఏ విధంగా ప్రతిస్పందించాలి అనేది ఈ కార్యక్రమంలో ఆయన చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ కొండలరావు, ఇన్చార్జ్ శేఖర్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా ఎస్ ఎల్ సి కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** సోమవారం శంకర్పల్లి నారాయణ స్కూల్లో ఎస్ ఎల్ సి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తల్లిదండ్రులు పాల్గొని వివిధ ప్రశ్నల రూపంలో విద్యార్థుల యొక్క సామర్థ్యాలను గ్రహించగలరు ఎంతో గొప్ప అనుభూతిని కూడా పొందారు ఇలాంటి విద్యార్థి యొక్క అకాడమీకు నైపుణ్యాలను స్వయంగా తల్లిదండ్రులు తెలుసుకోవడం అనేది చాలా మంచి విషయమని ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు నారాయణ యజమానియానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీ ఎం గోపాల్ రెడ్డి డి జి ఎం వల్లి కుమార్ ,ఆర్ ఎం టి ఎస్ స్వాతి ,సంగీత ,కోఆర్డినేటర్ కనకరాజు, అనూష వనిత ప్రధానోపాధ్యాయులు దివ్య, డిన్స్ శ్రీకాంత్, కార్తీక్ , ప్రధానోపాధ్యాయురాలు సనోవర్ , భాగ్యలక్ష్మి, ఏవో రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

